
# దిగివచ్చిన దేవతలు

పొట్లూరు సుబ్రహ్మణ్యం



అదో చిన్న పల్లె. అక్కడొకటి అక్కడొకటి గుడిసెలు ఓ నలభై దాకా ఉంటాయి. ఆ గుడిసెల లాగానే అందులోని మనుషులు వెన్నుకు అంటుకుపోయిన కడుపులతో ముడుచుకుపోయి ఉంటారు. ఆ పల్లెలో గుడిసెలేగాక అంతో ఇంతో ఆస్తి ఉన్న ఓ పది పెంకుటిళ్లు కూడా ఉన్నాయి. వాళ్ల పొలాల్లో కూలి చేస్తూ ఈ గుడిసె వాసులు బ్రతుకుతున్నారు.

అది మిట్టమధ్యాహ్నపు వేళ. ఆ పల్లెలోని మనుషులంతా పొట్ట కూటికి పనికి వెళ్లారు. ముసలీ, ముతకా, పిల్ల, జెల్లా ఎండకు తట్టుకోలేక గుడిసెల్లోనూ, చెట్ల నీడల్లోనూ తల దాచుకుని ఉన్నారు.

ఆ సమయంలో గుడిసె ముందు వేపచెట్టు క్రింద వాల్చిన కుక్కి మంచంలో పడుకుని ఉన్నాడు నరసయ్య. చేతి కర్ర మంచం కోడుకు ఆనించబడి ఉంది. మీసాల్లో కలిసిపోయి జీబురుగా పెరిగిన గడ్డం, ఎండిన పెదాలు, గుంటలు పడ్డ కళ్లు, అస్తిపంజరానికి చర్మం తొడిగినట్లున్న శరీరం, నడుముకు చుట్టుకున్న ఓ గోచి గుడ్డ, ఇదీ అతని ఆకారం. ప్రస్తుతం నూట రెండు డిగ్రీల జ్వరంతో మూలుగుతున్నాడు.

అదే సమయంలో అలాంటి శారీరక స్థితిలోనే ఉండి రవికె లేకుండా చిరుగుల చీరను ఒంటికి చుట్టుకుని ఉన్న అతని భార్య సీతమ్మ, పీకల దాకా కల్లు తాగి పెళ్లాన్ని కూలికి పంపి హాయిగా గుడిసెలో కునుకు తీసి లేచిన ఒక్కగానొక్క తమ కొడుకుతో తమ బాధ మొరపెట్టుకుంటోంది.

"ఒరే నాయనా. మీ నాయన నిన్నట్నించి జెరంలో ఉండాడురా. కొత్త అట్టా ఊళ్లోకి ఎల్లి పంతుల్ని కేకేసిరారా. మాత్రిస్తడు." అంది ఏడుపు గొంతుతో.

"ఏందే. మీకు గంజి పోయడానికి మామిప్పటికే సచ్చిపోతున్నాం. ఇంక మీకు వైద్దిగం ఏడ జేయించమంటవ్. ఇప్పటికే సూడు, మల్లి దిగులుతో ఎట్టయిపోయిందో" భార్య గుర్తుకొచ్చి బాధపడిపోయాడు.

"ఒరే. మీ నాయన నిన్ను సిన్నతనంలో ఎంత గారాబంగా పెంచిండురా. నువ్వే కులదైవమని ఇప్పటికీ అనుకుంటున్నాడ్రా. ఇప్పుడు గాని మాత్రేయకపోతే మీ నాయన సచ్చిపోతడ్రా" ఏడుస్తూ అంది సీతమ్మ.

"ఏందే నీ సొద. సస్తే సావనీ. పీడా వదలిపోద్ది. నన్ను ఇసిగించమాకు" అంటూ విసురుగా లేచి, తుండుగుడ్డ విదిలించి భుజాన వేసుకుని బయటకు వెళ్లిపోయాడు.

వంగిపోయిన సీతమ్మ, కొడుకు మాటలకు ఇంకా ఒంగిపోయింది. తమ రక్తం పంచుకు పుట్టిన బిడ్డ, తాము రక్తం ధారపోసి పెంచిన బిడ్డ, ఆడపిల్లల్ని శనిముండలంటూ నిర్లక్ష్యం చేసి వీడ్ని తలకెక్కించుకుంటే చివరకు వీడు చేసిన దేమిటి? శరీరం వణకుతుండగా కర్ర ఆధారంతో ఇంట్లోనుంచి బయటకు నడిచింది.

ఆమెకు గత స్మృతులు కళ్లముందు కదలాడ సాగాయి.....

నరసయ్య ఎంత మంచివాడో, సీతమ్మ అంత ఓర్పుగల ఇల్లాలు. సీతమ్మ తల్లి లాగే ఎన్ని కష్టాల్నయినా భరించగలదు. సీతమ్మకు ఏటా కాన్పే. సంకలో ఒక బిడ్డుంటే, కడుపులో ఒక బిడ్డుండేది. ప్రతి కాన్పూ ఆడపిల్లే.

నరసయ్య దంపతులు మగపిల్లవాడి కోసం స్వాతి చినుకు కోసం ఎదురు చూసే ముత్యపు చిప్పలా ఎదురు చూసేవాళ్లు. వాళ్ల దృష్టిలో కొడుకనే వాడు ఇంటికి వారసుడు. తమను ముసలి తనంలో ఆదుకునే దేవుడు. ఆడపిల్లలంటే ఎప్పుడయినా ఇల్లొదిలిపెట్టి మొగుడు వెంట వెళ్లేవాళ్లే.

ఎలాగయితేనేం, పదిమంది ఆడపిల్లల తరువాత సీతమ్మ కొడుకుని కన్నది. ఇంకేముంది, నరసయ్య ఆనందం పట్టశక్యం కాకుండా పోయింది. కొడుక్కి రాజా అని పేరు పెట్టాడు. ఉన్న దాంట్లోనే అతి గారాబంగా పెంచాడు. రాజాను ఏమనడానికి వీలులేదని ఆడపిల్లలందరికీ ఆజ్ఞలు జారీ చేసాడు. రాజా రాజు లాగానే పెరిగాడు. రోజులు గడుస్తున్నాయి. ఆడపిల్లలు పెళ్లిళ్లయి వెళ్లిపోయారు. గారాబం ఫలితంగా రాజా మొండివాడుగా, సోమరిపోతుగా తయారయ్యాడు. ఒక రోజు తల్లిదండ్రులకు చెప్పకుండా ఒక పిల్లను తీసుకొచ్చి ఇది నా పెళ్లాం అన్నాడు. అప్పటికే నరసయ్య, సీతమ్మ ముసలి వాళ్లయి పోయారు.

కొడుకు, కోడలు మీద ఆధారపడి బ్రతక్క తప్పలేదు. కొడుకు పట్టించుకోకపోవడం, కోడలు రుసరుసలు వాళ్లకు బాధాకరంగా ఉంది.....

ఆలోచనల్లోంచి బయటపడి భర్త మంచాన్ని సమీపించింది సీతమ్మ.

తన కొడుకు అన్న మాటలే గనక తెలిస్తే ముసలాయన గుండె పగిలి చస్తాడనుకుంది సీతమ్మ. నెమ్మదిగా కర్ర ఆడించుకుంటూ నరసయ్య మంచం దగ్గరకెళ్లి నిలబడింది. ఆమెకు తెలుసు. ఊళ్లో నాటువైద్యం చేసే పంతులు తనలాంటి బీదోళ్లింటికి రాడని, అందుకే భర్తను అక్కడికే తీసుకు వెళ్లాలనుకుంది.

"ఏమయ్యో. కొద్దిగా కళ్లు తెరువు" అంది మంచం మీదికి ఒంగి.

నరసయ్య నెమ్మదిగా కళ్లు తెరిచాడు. కాలువ గట్టున దుబ్బుగా పెరిగిన గడ్డిలాగా గడ్డం, మీసాల మరుగున ఉన్న పెదాలు చిన్నగా విచ్చుకున్నాయి.

"యాడికే సీతా" అన్నాడు వినీ వినిపించనట్లు.

"యాడికేందయ్యా. రాత్తిరి నుంచీ ఒళ్లు కాలిపోయే జెరం. ఇంకా ఇట్నే ఉంటవా ఏంది? పంతులు దగ్గరికెల్దాం పద. మాత్తరేస్తడు"


"వద్దులేయే. అదే తగ్గిపోద్ది. పొద్దుగూకే ఏళకల్లా"

"ఇదుగో సూడు. నువ్వేమన్నా వయసులో ఉండవా ఏంది, తట్టుకోవడానికి. నా మాటిని లెయ్యి."

భార్య నెమ్మదిగా మందలించేసరికి ఇక లేవక తప్పలేదు నరసయ్యకు.

నెమ్మదిగా మంచం మీద లేచి కూర్చుని, తరువాత కర్ర ఆధారంతో లేచి నిలబడ్డాడు.

ముందు సీతమ్మ నడుస్తూ ఉంటే, ఆమె చేయి పట్టుకుని నడుస్తున్నాడు నరసయ్య. అది మధ్యాహ్న సమయం. ఎండ నిప్పులు చెరుగుతూ ఉంది.



## అత్యాశకుపోయిన శ్రీహరి

కామెడీ విలన్ నుంచి హీరోగా మారిన శ్రీహరి చిత్రం 'పోలీస్' హిట్ అవడంతో అతని దశ తిరిగింది. తరువాత శ్రీహరి యాక్ట్ చేసిన దేవా, సాంబయ్య కూడా సక్సెస్ అవడంతో శ్రీహరిని ఆ చిత్రాలు హీరోగా నిలబెట్టాయి. దీనితో శ్రీహరికి డిమాండ్ పెరిగింది. శ్రీహరి దాన్ని సద్వినియోగం చేసుకోకుండా ఒక్కసారిగా 'రెమ్యూనరేషన్ పెంచేశాడు. 'అయోధ్యరామయ్య' చిత్రం పరా జయం పాలయినా కూడా శ్రీహరిలో మార్పు రాలేదు. నిర్మాతలు శ్రీహరి చుట్టుపక్కలకు కూడా రావడం మానెయ్యడంతో మళ్ళీ అతను రెమ్యూనరేషన్ తగ్గించుకున్నాడు. 'భద్రాచలం' విజయం సాధించడంతో శ్రీహరి పరిస్థితి కాస్త మెరుగుపడుతోంది. అత్యాశకుపోయిన శ్రీహరికి జ్ఞానోదయం అయింది.

పశువులు తిరగడం లేదు. పక్షులు ఎగరడం లేదు. అన్నీ నీడన ఉన్నాయి. ఆ సమయంలో క్రింద మండి పోతున్నా నేల చెప్పులు లేక పోవడంతో చుర్రుమనిపిస్తోంది. పైన ఎండకు ఏ ఆచ్ఛాదన లేని వీపులు కాలిన పెనముల్లా తయారవుతున్నాయి. కడుపులో మంట ఆర్పడానికి ఉదయం నుంచీ ఇద్దరిలో ఎవరూ దోసెడు గంజి కూడా త్రాగలేదు. ఆ నిశ్శబ్దం సమయంలో ఇద్దరి చేతుల్లోని కర్రలు భూమిని తగిలి ఒక లయబద్ధంగా 'టక....టక....' మని శబ్దం చేస్తున్నాయి. అరగంట తరువాత వాళ్లు ఆ పల్లెలోనే ఉన్న నాటువైద్యుడి ఇంటికి చేరుకున్నారు.

బయట వరండాలో ఇద్దరూ ఉసురుమంటూ కూలబడిపోయారు. నరసయ్య కూర్చునే శక్తి కూడా లేక వెల్లికిలా పడుకుని రొప్పసాగాడు. సీతమ్మ పరిస్థితి కూడా అంతే. అయితే కాస్త నిగ్రహం చూపింది. ఒకప్పుడు కాయకష్టం చేసిన శరీరాలు కావడంతో ఈనాడు కూడా బాధల్ని ఓర్చుకో గలుగుతున్నాయి.

బయటికి వచ్చి చూసిన నాటు వైద్యుడు, "ఏంది సీతమ్మా, ఇట్లా వచ్చినవు" అని, "అరె.... నరసయ్యకు బాగాలేదా" అంటూ నరసయ్య ప్రక్కనే గొంతు కూర్చుని నాడి చూశాడు.

"ఏంది సీతమ్మా, ఎప్పట్నుంచి జెరం" అనడిగాడు.

"రాత్రి నుంచి స్యాములూ"

"అయితే ఇంత ఎండలోనా తీసుకు వచ్చేది. ఉదయాన్నే నీ కొడుకుని పంపిస్తే మాత్ర ఇచ్చి పంపకపోయానా."

"ఆడికి తీరిక లేదు సాములో. పొద్దున్నే కూలి కెళ్లిండు. రెక్కాడితేనే డొక్కాడే బతుకులు గదా మాయి."

"ఎందుకు సీతమ్మా. కొడుకునట్లా సమర్థిస్తావు. మీ ఇంట్లో సంగతులు నాకు తెలియవా. వాడిప్పుడు ఈవీధి చివర పాక దగ్గర కల్లు తాగుతున్నాడు. పాపం, 'కొడుకో... కొడుకో....' అంటూ నరసయ్య కొడుకుని కన్నందుకు ఏం ప్రయోజనం."



సీతమ్మ పంతులు మాటలకు చాలా బాధపడిపోయింది. తను ఇంతకాలం కొడుకు పెట్టే బాధల్ని ఎవరికీ చెప్పుకోలేదు. కాని ఊళ్లో అందరూ తమని గమనిస్తూనే ఉన్నారన్నమాట. ఏమయినా కొడుకుని గురించి అంతా ఇలా అనుకోవడం, చాలా బాధగా ఉంది ఆమెకు.

పంతులు ఇంట్లోకి వెళ్లి ఓ మాత్ర, సత్తు గ్లాసుతో నీళ్లు సీతమ్మకిచ్చి, "ఈ మాత్ర మింగించు" అన్నాడు.

సీతమ్మ అతి కష్టం మీద భర్త నోరు తెరచి మాత్ర వేసి గొంతులో నీళ్లుపోసింది. గుటక వేసి మింగాడు నరసయ్య.

పది నిముషాల తరువాత మళ్లీ పరీక్ష చేసిన పంతులు, "లాభం లేదు సీతమ్మా. ఈ మాత్ర ఏం పని చెయ్యలేదు. దీనికి ఇంజక్షను పడాల్సిందే."

"ఎయ్యండి సామే. తమ దయ"

"నా దగ్గరిప్పుడెక్కడిది సీతమ్మా. డబ్బులిచ్చి ఎవర్నన్నా టౌనుకు పంపాలి."

సీతమ్మ బలహీనమైన గుండె ఒక్క క్షణమాగి కొట్టుకోసాగింది.

"ఇంజెక్షను పది రూపాయలు. పొయ్యొచ్చినోడికి ఇంకో పదిరూపాయలు. ఎవడో ఎందుకు నీ కొడుకుని పంపు" అన్నాడు పంతులు.

సీతమ్మకు నిరాశతో కళ్లలో నీళ్లు తిరిగాయి.

రోజుకు రెండు పూటలు గంజిపోసే దానికే కొడుకు సణుగుతూ ఉంటే ఇప్పుడు పది రూపాయలు చార్జి పెట్టుకొని వెళ్లి, పది రూపాయల ఇంజెక్షను పట్నం కెళ్లి తెస్తాడా. అంతా కల్ల అనుకొంది. వాడ్నడిగి లేదనిపించుకునేకంటే ఊళ్లో ఎవరినయినా అడిగి ఇరవై రూపాయలు అప్పు తెచ్చుకోవచ్చు అనుకుంది.

అలా అనుకుందే గాని తనను జూసి అప్పు ఎవరిస్తారనే అనుమానం కూడా ఉంది.

"సామే. ఇప్పుడే వస్తా డబ్బులు తీసుకుని" అంటూ కర్ర భూమ్మీద తాటించుకుంటూ ముందుకు కదిలింది.

"ఇదుగో ఇంజెక్షను రాసిస్తా. డబ్బులు తీసుకుని అట్నించటే ఎవర్నన్నా టౌనుకు పంపు" అంటూ కాగితం మీద తేవలసిన ఇంజెక్షను పేరు వ్రాసిచ్చాడు.

ఆ ఎర్రని ఎండలో ఆ ఊళ్లో ఉన్న ప్రతి ఇల్లూ తిరుగుతోంది సీతమ్మ అప్పుకోసం. ఆ సమయంలో ఎవరూ ఇళ్ల దగ్గర లేరు. అందరూ కూలికి, వ్యవసాయ పనులకు వెళ్లి ఉన్నారు. ఇళ్ల దగ్గర ముసలి వాళ్లు తమ దగ్గర ఏమీ లేదని చెబుతున్నారు. ఒకవైపు శరీరం శోష వచ్చినట్లు పడిపోతోంది. కానీ అనుకున్న పని ఏమీ కాలేదు.

ఇక సీతమ్మ మనసులో ఒకటే ఆలోచన. ఎలాగయినా తన భర్తను రక్షించుకోవాలి. ఎలా? తన దగ్గరేముంది. ఒకటే ఒకటుంది. అదే! తాళి బొట్టు. పట్నం వెళ్లి అది కుదువ బెట్టి డబ్బు తీసుకుని ఇంజెక్షను తెచ్చి భర్తను రక్షించుకోవాలి. ఈ ఆలోచనరాగానే ఆమెకు వేయి ఏనుగుల బలం వచ్చినట్లయింది. అంతే.....

ఆ మండుటెండలో ఒంటరి బాటసారిలా అడ్డదారిన కాలిబాట వెంట నడవడం మొదలు పెట్టింది. శరీరంలో కొత్తగా పుట్టిన ఉత్సాహం వల్ల ఆయిదు మైళ్ల దూరంలో ఉన్న పట్నం ఆమెకు పెద్ద దూరం అనిపించలేదు.

* * *

నరసయ్య మెల్లగా తల విదిలించేడు. ముఖం మీద చల్లని నీళ్లు పడేసరికి. ఎదురుగా నాటు వైద్యుడు పంతులు. రెండు చేతులెత్తి నమస్కారం పెట్టాడు నరసయ్య.

"ఏకేం భయం లేదు గాని, కాసేపు పడుకో. సీతమ్మ సమయానికి నిన్నిక్కడికి తీసుకురావడం చాలా మంచిదయింది."

అటూ ఇటూ చూసి అడిగాడు నరసయ్య "అదేడికి బోయింది సామే" అని.

"ఆమె నీకు ఇంజక్షను కొనడానికి డబ్బులు తేను బోయింది గాని, నువ్వింక కాసేపు పడుకో"

*(38వ పేజీ చూడండి)*

# స్పిన్ ట్రానిక్స్

ఐ-టెక్, బయో-టెక్, నానో-టెక్‌ల లాగే "ఎలెక్ట్రానిక్స్" తర్వాత "స్పిన్ ట్రానిక్స్" అన్న మాట వినపడుతోంది.

న్యూయార్క్ వద్ద ఉన్న బఫెలో విశ్వవిద్యాలయంలోని భౌతికశాస్త్రం (ఫిజిక్స్) శాఖకి చెందిన శాస్త్రవేత్తలు "స్పిన్ ట్రానిక్స్" అనతగిన సాంకేతిక విజ్ఞాన విభాగం (టెక్నాలజీ) ఒక దాని సృష్టికి వీలు కల్పించారు.

కంప్యూటర్‌లలో "చిప్స్" వాడుతారన్న సంగతి చాలా మందికే తెలుసు! ఈ చిప్‌లలో ఎలెక్ట్రాన్‌ల కదలికలే కంప్యూటర్‌లు పని చెయ్యటానికి ఆధారాలు.

రోజురోజుకీ చిప్‌ల పరిమాణాలు తగ్గుతున్నాయి. పరిమాణాలు తగ్గి వాటి శక్తి పెరుగుతోంది!

ఇంకా ఇంకా చిన్న చిప్‌లు కావాలి కాని ఈ ధోరణికి అంతు ఎక్కడ?

ఇప్పటికే పరిమితుల దగ్గరికి వచ్చెయ్యటం జరిగింది, అని శాస్త్రవేత్తలు అంటున్నారు.

బఫెలో విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగం శాస్త్రవేత్తలు చిప్‌ల కొలతలు తగ్గించటానికి ఒక కొత్త పద్ధతి అనుసరిస్తున్నారు!

## ఎలెక్ట్రాన్‌ల పరిభ్రమణం

సాధారణంగా పరమాణువుల "మధ్య" ఒక కేంద్రం(న్యూక్లియస్) ఉంటే ఈ కేంద్రం చుట్టూ ఉన్న చోటులో ఎలెక్ట్రాన్‌లు కదులుతూ ఉంటాయని పాఠం పుస్తకాలు తెలుపుతాయి.

అంతే కాకుండా, ఈ ఎలెక్ట్రాన్‌లు బొంగరాల లాగ (భూగోళం లాగా!) పరిభ్రమిస్తూ ఉంటాయని శాస్త్రవేత్తలు చెబుతారు.

ఒక ఎలెక్ట్రాన్ పరిభ్రమిస్తే అది ఎడమవయిపుగా అయినా పరిభ్రమించవచ్చు లేదా దానికి వ్యతిరేకంగా కుడివయిపుగా అయినా పరిభ్రమించవచ్చు.

ఈ పరిభ్రమణాన్ని అనుసరించి "చిప్" పనిచేసే తీరుని నిర్ణయించవచ్చు.

## ఆన్-ఆఫ్-కుడి-ఎడమ

డిజిటల్ కంప్యూటర్‌లుగా పిలువబడేవి. లెక్కలలో "ద్వయి"(ఇంగ్లీషులో బయినరీ) పద్ధతిగా వర్ణించబడే దానిని పట్టి పని చేస్తాయన్న మాట ఇప్పటికే బాగా నలిగిపోయింది!

ఈ ద్వయి పద్ధతిలో సున్నా, ఒకటి-ఈ రెండు అంకెలనే వాడుతారు, కంప్యూటర్ తాలూకు మీట (స్విచ్) "వేసి" (ఆన్) ఉంటే లేదా "ఆపి"(ఆఫ్) ఉంటే ఈ రెండు స్థితులకీ ఒకటి, సున్న అంకెలని కేటాయించి అన్ని రకాల కార్యక్రమాలనీ చేస్తారు-ఇది కూడా ఈ రోజులలో ఒక సుపరిచితమయిన విషయం.

వేసి(ఆన్), ఆపి(ఆఫ్) స్థితుల బదులు ఎలెక్ట్రాన్ పరిభ్రమణం ఎడమ, కుడి వయిపులకి ఉండటాన్ని వాడి కంప్యూటర్‌ల మీద పని చెయ్యవచ్చునని ప్రస్తుత పరిశోధకులు అంటున్నారు.

ఈ విషయంలో వారు (బఫెలో విశ్వవిద్యాలయం వారు) ప్రయోగాలు కూడా చేశారు.

ఈ పద్ధతి కనుక వాడకంలోకి వస్తే "చిప్"ల పరిమాణాలు వేల రెట్లు తగ్గగలవు!

అయితే, బఫెలో విశ్వవిద్యాలయం వారి మొదటి ప్రయోగాలన్నిటినీ "అతిశీతల" పరిస్థితులలో చెయ్యవలసి వచ్చింది.

కంప్యూటర్‌లతో పని చెయ్యాలంటే ఇంతకన్నా తక్కువ శీతల పరిస్థితులు కావాలి.

అందుచేత బఫెలో విశ్వవిద్యాలయం పరిశోధకులు నోటర్‌డామ్, పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయాల పరిశోధకులతో కలిసి మరికొంత కృషి చేశారు,

ఈ కృషి ఫలించింది! ఇంతకీ వారు ఏమి చేసినట్లు?

## సెమీకండక్టర్‌ల ద్వారా విజయం

కంప్యూటర్‌లలో వాడే "సెమీకండక్టర్"లని మార్చి మార్చి చూశారు. చివరికి గాలియమ్ ఆంటిమొనయిడ్, మాంగనీసు పొరలు కొన్ని కల సెమీకండక్టర్‌లని వాడారు, దీనితో విజయం సాధించారు!

బఫెలో పరిశోధకుడు హూంగ్‌లువో(పేరుని పట్టి చీనా దేశపు సంతతికి చెందిన వ్యక్తి) చేసిన ప్రకటన ప్రకారం 127 డిగ్రీల సెల్సియస్‌లో కూడా వారి ప్రయోగాలు "పని చేశాయి."

ఎందుకు, ఎలాగ పని చేశాయో శాస్త్రవేత్తలకే సరిగ్గా అర్థం కావటం లేదు. కాని కొత్త సెమీకండక్టర్‌ల యొక్క "అయస్కాంత గుణాల" వల్లనే అని వారు అనుకుంటున్నారు.

హూంగ్‌లువో మాటలలో "ప్రగతి సాధిస్తున్నాము." అనతి కాలంలోనే "స్పిన్ ట్రానిక్స్" అన్న కొత్త సాంకేతిక విజ్ఞాన శాస్త్ర విభాగం బాగా అభివృద్ధి చెందగలదని ఎదురు చూడబడుతోంది.

**(ఒ.వి)**

## దిగి వచ్చిన దేవతలు

(35వ పేజీ తరువాయి)

అంటూ లోపలికి వెళ్లిపోయాడు పంతులు.

నరసయ్య ఉలిక్కిపడ్డాడు. 'మందులు కొనడానికి డబ్బులు తేవడానికి ఎళ్లిందా? ఏడుండయి డబ్బులు దాని పిచ్చిగాని. రాత్రంతా గంజి లేకుండా తన పక్కనే కింద పడుకొని దొర్లాడుతుండింది తనకు తెలియదా. కూడుపెట్టని కొడుకు డబ్బులిస్తాడని ఎట్టనుకొంది. దానికి అభిమానమనేది ఉంది. ఇంతకాలం ఒళ్లు గుల్ల చేసుకొని తాము ఎంతో అభిమానంగా కొడుకుని సాకితే, వాడికిప్పుడు తాము చేదయ్యారు. అది దానికీ తెలుసు' అనుకున్నాడు.

ఇక ఉండలేకపోయాడు నరసయ్య. అటూ ఇటూ చూశాడు. పంతులు ఇంట్లో ఎక్కడో ఉన్నాడు. ఇదే సమయమనుకున్నాడు.

ఒంట్లో ఉన్న సత్తువంతా కాళ్లలోకి తుచ్చుకొని లేచి నిలబడ్డాడు. కర్ర పట్టుకుని ఉన్న చేయి వణికింది. కాళ్లు తడబడ్డాయి. ఒక నిముషం నిలబడి గుండె కుదురు చేసుకున్నాడు. నడిచిపోతున్న శవంలా ముందుకు అడుగులు వేయడం మొదలు పెట్టాడు.

వీధిలోకి అడుగుపెట్టిన నరసయ్యకు ఎదురొచ్చిన ఎనిమిదేళ్ల పిల్లవాడు చెప్పాడు.

"తాతో.... అవ్వ ఇట్టా ఈదినబడి పోయింది"

"ఎట్టా" కంగారుగా అడిగాడు నరసయ్య.

ఊరు వదలి అడవివైపున వెళ్లే కాలిదారి చూపించాడు వాడు.

నరసయ్య వాడి మాటలు నమ్మక కొద్ది దూరం నడచి మిగతా పిల్లల్ని కూడా అడిగాడు. వాళ్లంతా అదే దారి చూపించారు.

నరసయ్య అడుగులో అడుగు వేస్తూ ఊరు దాటాడు. ఊరు దాటి ఊరికి ఉత్తరం వైపుగా నున్న కాలి బాట వెంట నడవడం మొదలు పెట్టాడు. అతని మెదడులో ఒకటే ప్రశ్న. 'సితా! రాత్రి నుంచి కడుపులో గుక్కెడు గంజి లేని నువ్వు ఇంత ఎండలో ఏడికి పోయినావు. నా జెరం సంగతి సూసినవే గాని నీ శక్తి సంగతి ఆలోచించక పోతివే' అని ఏడుస్తున్నాడు.

నరసయ్య శరీరంలో నూటొక్క డిగ్రీల జ్వరం. పైన నిప్పులు చెరిగే ఎండ, విసురుగా ముఖాన తగులుతున్న సెగగాలి, ముందే ఎండిపోయి ముందుకు వంగి ఉన్న శరీరం, ఈ ఎండకు ఇంకా ఎండి పోయింది. నడుం మీద నాలుగు మూరల గుడ్డ తప్ప శరీరం మీద ఇంకే ఆచ్చాదనా లేదు.

నరసయ్య వడివడిగా నడుస్తున్నాననుకుంటున్నాడు. అది అతని ఊహ మాత్రమే. అడుగులు పడినచోటనే పడుతున్నాయి. ఏమాత్రం దూరం జరగడం లేదు. గొంతు ఎండుకు పోతోంది. 'దాహం..... దాహం....' అని అరుస్తున్నాడు. మాట బయటకు రావడం లేదు. శరీరం బెండులా తేలిపోతూ ఉంది.

నడుస్తూ, నడుస్తూ నరసయ్య దారిలోనే ఒకచోట కూలిపోయాడు.

✳ ✳ ✳

నరసయ్య కళ్లు తెరిచేసరికి మొట్టమొద
తన మంచం ప్రక్కనే కూర్చుని
తుడుచుకుంటూ, ముక్కు చీదు
కనిపించింది అతని భార్య సీతమ్మ.
చూసిన అతనికి, తన చుట్టూ నిల
ముఖంలోకే చూస్తున్న పదిమంది
కనిపించారు.

"నేనేడుండను"

"నాయనా! నీకేం భయం లేదు
ఇంట్లో ఉండావు. ఇంద మాత్ర మింగు." అంద
కూతురు. దుప్పటి క్రింద నుంచి మాత్ర తీస్తూ. రెండో కూతురు గ్లాసుతో నీళ్లు తెచ్చింది. మూడో కూతురు తండ్రి వీపు చుట్టూ చేయి వేసి లేపి కూర్చోబెట్టింది. నాలుగో కూతురు విసనకర్రతో తండ్రికి విసరసాగింది. అయిదో కూతురు తండ్రి కాళ్లు పట్టసాగింది.

మిగతా కూతుళ్లు కళ్లు తుడుచుకుంటూ ఏడుస్తున్నారు. అందరూ వివాహితులే.

"నేనీడ కెందుకొచ్చినా" అన్నాడు మాత్ర మింగి గతం ఆలోచించడానికి ప్రయత్నిస్తూ నరసయ్య.

"అదంతా పెద్ద కత. అనక సెప్తాన్లే" అ



### సన్నీ నిర్లక్ష్యం

సన్నీ డియోల్ తన సొంత సినిమా 'భగత్‌సింగ్' కోసం రాజ్‌కుమార్ కోహిలీ చిత్రాన్ని విడుదలకు నోచుకోకుండా చేసాడు. సన్నీతో తియ్యవలసిన షూటింగ్ కేవలం ఐదురోజులు మాత్రమే ఉందట. కానీ సన్నీ డేట్స్ ఇవ్వడానికి కుదరదు అన్నాడుట. రాజ్‌కుమార్ కోహిలీని ఈ విధంగా సన్నీ ఇబ్బంది పెట్టడం బాగోలేదని అతని సహనటులు అంటున్నారు.


# ప్రియదత్త

సకుటుంబ సచిత్రవార పత్రిక

**సంవత్సర చందా : పోస్టు ద్వారా రు.399/-**

**6 నెలల చందా : పోస్టు ద్వారా రు. 200/-**

**3 నెలల చందా : పోస్టు ద్వారా రు. 100/-**

**సంవత్సర చందా : ఏజెంట్ ద్వారా రు. 364/-**

**6 నెలల చందా : ఏజెంట్ ద్వారా రు. 182/-**

**3 నెలల చందా : ఏజెంట్ ద్వారా రు. 91/-**

**మీ చందా మొత్తాన్ని మనియార్డర్ ద్వారా కానీ, క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో కానీ చెన్నయ్‌లో చెల్లించేలా "ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్" పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004 చిరునామాకి పంపకోరుతున్నాము. చెన్నయ్‌లో ఉన్న వారు చెక్కు ద్వారా పంపవచ్చు.**

**- మేనేజర్**



**కంచే "చేను" మెయ్యడమంటే...?**

రక్షకుడే "రేప్" చెయ్యడం!

* * *

**పెద్దదానికన్నా, చిన్నదానికి "విలువ" ఎక్కువ. ఎందులో?**

రూపాయి నాణెంకన్నా, ఐదురూపాయల నాణెం విలువ ఎక్కువ విషయంలో!

* * *

**"పెళ్ళి"కి కావలసిన దేమిటి?**

"గో(త్రం" - "సూ(త్రం"

* * *

**నాటి చిత్రాలకూ, నేటి చిత్రాలకూ గల "తేడా" ఏమిటి?**

నాటి చిత్రాల్లో "సుద్దులు!"

నేటి చిత్రాల్లో "గు(ము)ద్దులు!"

* * *

**ఆదివారం శెలవు ఎందుకు?**

ఆ వారంలో వచ్చిన "ముడుపులు" కూర్చుని లెక్క పెట్టుకోవడానికి!

* * *

**సర్వర్‌కి "టిప్" దేనికి?**

బయట "టిప్-టాప్"గా బ్రతకడానికి!

* * *

**"శోభనం గది"లో "పాలూ-పళ్ళూ" ఎందుకు?**

పోయిన "శక్తి" పుంజుకోడానికి!

* * *

**"హనీమూన్" దేనికి?**

"నెల" తప్పడానికి!

* * *

**"నిరోధ్" దేనికోసం?**

పిల్లలు "బుడగలు"గా ఊదుకోవడానికి!

* * *

**"గుసగుసలు" దేనికి?**

మరొకరి "కొంప" కూల్చడానికి!

...భార్య సీతమ్మ.
అయితేందో అయోమయంగా ఉండాదే. సెబితే వచ్చింది మతి కుదరదు" అన్నాడు.
...ం మొదలు పెట్టింది పెద్ద కూతురు.
...్యా, ఇయ్యాల మనూరు కొండయ్య ...నప్పుడు, మా నాయన, అమ్మ ...అడిగిన. మీ సంగతి అంతా చెప్పిండు. ...మ్మల్ని సరిగ్గా సూడ్డం లేదని, నువ్వు ...ఉండావని. అంతే కూడు గబగబా ...డుకొని, ఇంత తిని, ఇంత సంచిలో పెట్టుకుని మనూరికి బయలుదేరినా. ఊరు కొంతదూరం ఉందనగానే ఒక సెట్టు కింద కూసొని అమ్మ ఒకటే ఇదిగా ఏడస్తా కనిపించింది. నాయన కేటయిందని ఏడస్తా అడిగినా. నీ సంగతంతా సెప్పింది. అమ్మకు వడిసే ఒపిగ్గాడా లేదు. ఆమెను బతిమలాడి కూసంత అన్నం పెట్టా. కొద్దిగా బలం వచ్చింది.

ఇద్దరం కలిసి వత్తున్నం. కొద్ది దూరం వచ్చేసరికి నువ్వు దార్లో బోర్లా పడి ఉన్నావ్. అమ్మా, నేమా భోరున ఏడుస్తూ నిన్ను లేవదీసినం. నీ శరీరం కాలిన నిప్పు లాగుంది. ఎంటనే నిన్ను ...వ ఏసుకుని మా వూరికి తీసికొచ్చినా. నిన్నటినించీ నీ పెద్దల్లుడు రోజూ డాకటర్ని తీసకొచ్చి సూపిత్తుండడు. నీ మిగతా అల్లుళ్ళంతా నిన్ను జూసి ఎల్లిర్రు. చెల్లెళ్లు మాత్రం ఉండారు" సవిస్తరంగా జరిగింది చెప్పింది.

"అమ్మా, మీ తమ్ముడు రాలేదా."

"ఇంకా ఆడిమీద ఆశెందుకు నాయనా. ఆడి కోసం మీ పెద్దల్లుడు రెండుసార్లు ఊరికి బోయిచ్చిండు. వాడు రానని ఖండితంగా చెప్పేసిండు. ఎందుకు నాయనా ఆడికోసం పాకులాడ్డం. నీకు పదిమంది కూతుళ్లముండాం. మీకెక్కడున్నా జగమెల్లిపొద్దె. మేం బతికే కష్టంలోనే మీకింత పెట్టాలని నిన్న మేమంతా అనుకున్నం. ఉదయం, సాయంత్రం మీ అల్లుళ్లంతా వచ్చి రోజూ చూసి పోతున్రు. మాకు లేకపోయినా మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకుంటాం" అంది పెద్ద కూతురు. మిగతా కూతుళ్లు అవునన్నట్లు తలలూపారు.

నరసయ్య ఆనందం అంతా ఇంతా కాదు. ఆడపిల్లలని శనిముండలని, దయ్యాలని, తను చిన్నతనం నుంచి హీనంగా చూశాడు. కొడుకు కోసం ఎంతో కాలం ఎదురుచూసి కొడుకు పుట్టగానే వాణ్ని రాజాలా పెంచాడు. చివరకు అవసానదశలో వాడు గెంటేస్తే వీళ్లు కడుపులో పెట్టుకొని చూస్తున్నారు.

నరసయ్యకు తనూర్లోని ఒక మహావృక్షం గుర్తుకు వచ్చింది. అది ఎన్నో శాఖోపశాఖలతో తరతరాలుగా ఉన్న మామిడి చెట్టు. అన్ని కొమ్మలు తియ్యని మామిడి పండ్లు కాస్తే, అదేమి విచిత్రమో దక్షిణం వైపు నున్న ఒకే ఒక కొమ్మ మాత్రం పుల్లని మామిడి కాయలు కాస్తుంది. అది దేవుని సృష్టి. అలాంటిదే తన జీవితం కూడా. తను బలంగా భూమిలోకి పాతుకుని ఉన్న వేళ్లయితే తన భార్య మహా వృక్షం. శాఖోప శాఖలుగా చీలిపోయిన కొమ్మలు తన సంతానం. అందులో దక్షిణం వైపు నున్న కొమ్మ తన కొడుకు.

కూతుళ్లవైపు నీళ్లు నిండిన కళ్లతో చూశాడు నరసయ్య. అందులో కృతజ్ఞత ఉంది. వాళ్ళు ఇప్పుడు అతని కంటికి శని ముండలుగా కనిపించడం లేదు. దిగి వచ్చిన దేవతలుగా కనిపిస్తున్నారు. నరసయ్య కళ్లలోకి ఉప్పొంగిన ఆనంద భాష్పాలను ఆప్యాయంగా తన పైట చెంగుతో తుడిచింది రెండవ కూతురు.